ప్రజాశక్తి

గురువారం 9 మార్చి 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు



గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం మంచికలపూడి సభలో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి



పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో నిర్వహించిన వేడుకల్లో మహిళలతో జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

భయపడే రోజులు పోవాలి

- మహిళలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతున్న ప్రభుత్వాల విధానాలు
- మంచికలపూడి సభలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి
- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం - పలువురికి సత్కారం

ప్రజాశక్తి - దుగ్గిరాల

సమాజం ఎంతో పురోగతి సాధించినా మహిళల విషయంలో ఇంకా వెనకబాటు తనం కనిపిస్తోందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక మహిళలను అణచిపెట్టే ధోరణి, దాడులు మరింతగా పెరిగాయని ఆవేదన వెలిబుచ్చారు. ఆడపిల్లని బయటకు పంపాలన్నా, మహిళలు ఒంటరిగా వెళ్లాలన్నా భయపడే దశలోనే ఇంకా ఉన్నామని, రోజులు పోవాలంటే మహిళలు సంఘటితంగా ఉద్యమించడం, హక్కులను సాధించుకోవడం అవసరమని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దుగ్గిరాల మండలం మంచికలపూడిలో ఐద్వా ఆధ్వర్యంలో సభ బుధవారం నిర్వహించారు. సభకు ఐద్వా మండల అధ్యక్షులు స్వర్ణ గౌరీ అధ్యక్షత వహించగా రమాదేవి మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల చాలా సంకుచితమైన భావనలు సమాజంలో ఉన్నాయని, వీటిని ఎదుర్కొని కొందరు చదువుతున్నా ఆర్థిక పరిస్థితులు సహకరించడం లేదని అన్నారు. పీజులు చెల్లించలేక, వేధింపులు తాళలేక విద్యార్థినులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలను గుర్తు చేశారు. మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరుగుతున్నా

▸ 2లో

గ్రూపు రుణం చెల్లిస్తేనే తనఖా బంగారాన్నిస్తాం..

బ్యాంక్ ఆఫ్ బరోడా చర్యతో మహిళ ఆవేదన

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణానికి చెందిన పూజిత మహిళా సంఘం సభ్యులు స్థానిక బ్యాంక్ ఆఫ్ బరోడాలో డ్వాక్రా రుణం పొందారు. అనంతరం సభ్యులు బ్యాంకుకు కొంత బకాయి పడ్డారు. సభ్యులు ఒకరిద్దరు రుణం మొత్తం చెల్లించగా కొందరు ఇంకా చెల్లించాల్సి ఉంది. ఈ క్రమంలో గ్రూపునకు చెందిన కొసనం పరిమళ అనే మహిళ తన వ్యక్తిగత అవసరాల కోసం 20 గ్రాముల బంగారాన్ని బ్యాంకులో రూ.60 వేలకు తనఖా పెట్టి రుణం తీసుకున్నారు. ఆ రుణాన్ని తిరిగి చెల్లించి బంగారాన్ని తెచ్చుకునేందుకు బ్యాంకుకు వెళ్లగా డ్వాక్రా గ్రూపునకు సంబంధించి రూ.40 వేల రుణం బకాయి ఉందని, అది చెల్లిస్తేనే బంగారాన్ని ఇస్తామని అధికారులు చెప్పడంతో ఆ మహిళ అవాక్కయ్యారు. ఇది తన వ్యక్తిగత బంగారం రుణమని,

▸ 2లో

బ్యాంకును ముట్టడించిన మహిళలు

2లో

నేటి నుండి పెన్షనర్ల ఆందోళనలు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి గురువారం నుండి ఉద్యమ కార్యాచరణ చేపట్టనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వెంకటేశ్వర్లు, జి.ప్రభుదాసు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్, ఖజానా అధికారి కార్యాలయాలు, తహశీల్దార్, సబ్‌ట్రెజరీ అధికారులకు వినతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. 10వ తేదీన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపిలకు వినతిపత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. పెన్షనర్లకు ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు 2018 జులై 1 నుండి డిఆర్ ఎరియర్లు చెల్లించాలని, ప్రస్తుతం బకాయి ఉన్న డిఆర్ విడుదల చేయాలని, 11వ పిఆర్‌సి అరియర్లు వెంటనే చెల్లించాలని, పెన్షనర్లకు పే ఫిక్సేషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని, 11వ పిఆర్‌సిలో ఉన్న అసంబద్ధాల సవరణకు అనామలీస్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. 2023 జులై 1 నుండి వేతన సవరణ చేయాల్సి ఉన్నందున 12వ పే కమిషన్ ఏర్పాటుకు ఉత్తర్వులు ఇవ్వాలని, పెన్షన్ చెల్లింపుల్లో జాప్యం నివారించాలని, హెల్త్ కార్డులపై కార్డ్‌లెస్ ట్రీట్‌మెంట్‌ను అన్ని హాస్పిటల్స్‌లో అమలు చేయాలని తదితర డిమాండ్లపై చేపట్టనున్న ఈ ఆందోళనల్లో పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఉగాదికైనా గృహం సిద్ధమయ్యేనా?

- ప్రచారం ఘనం - పురోగతి శూన్యం
- జగనన్న కాలనీల్లో నత్తనడకన పనులు
- ఇప్పటికీ 50 శాతమే పూర్తి

ప్రజాశక్తి-తెనాలి



సిరిపురం లేఔట్‌లో నిర్మాణంలో ఉన్న ఇల్లు

జగనన్న కాలనీల్లో గృహనిర్మాణాలు వేగవంతం కావాలి. ఉగాది నాటికి తొలివిడత మంజూరైన వాటిలో అధిక శాతం పూర్తి చేసి మూకుమ్మడి గృహప్రవేశాలు కన్నుల పండువగా జరగాలంటూ ఇప్పటికే జిల్లా, నియోజకవర్గ స్థాయి సమావేశాల్లో అధికారులు హడావుడి చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఆచరణ మాత్రం లక్ష్యానికి ఏమాత్రం అనుగుణంగా లేదనేది స్పష్టమవుతోంది.

తెనాలి పట్టణ పరిధిలో జగనన్న కాలనీ లేఔట్లు పెదరావూరు-1, బుర్రిపాలెం, నేలపాడు, జగ్గడిగుంటపాలెం, ఐతానగర్ గోలి డొంకరోడ్డులో మొత్తం ఐదు లేఔట్లు ఉన్నాయి. వీటిలో తొలి విడత లక్ష్యంగా పెదరావూరు-1లో 1841, బుర్రిపాలెం (సిరిపురం రోడ్డు)లో 3333, నేలపాడులో 2182, , జగ్గడిగుంటపాలెంలో 1080, ఐతానగర్ గోలి డొంకలో 1785 గృహాలు, మొత్తం 10,225 గృహాలు మంజూరయ్యాయి. ఈ లేఔట్లలో గృహనిర్మాణాలు చేపట్టేందుకు లబ్ధిదారులకు విడతలవారీగా అవగాహన కల్పించగా నిర్మాణానికి కాంట్రాక్టర్లు కూడా ముందుకొచ్చారు. ఈ క్రమంలో మంజూరైన గృహాల్లో 10 శాతం నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తిచేయాలనేది అధికారుల తాజా లక్ష్యం.

▸ 2లో



మాట్లాడుతున్న సిపిఎం, సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శులు గుంటూరు విజయ్‌కుమార్, మారుతి వరప్రసాద్

డిఇఒ వ్యాఖ్యలు సిగ్గుచేటు

- ఉద్యోగులు, ఉపాధ్యాయులపై ప్రభుత్వ వేధింపులు ఆపాలి
- సిపిఎం, సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శులు గుంటూరు విజయ్‌కుమార్, మారుతి వరప్రసాద్

ప్రజాశక్తి - నరసరావుపేట

సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషించే ఉపాధ్యాయులను డిఇఒ దూషించడం, చులకనగా మాట్లాడ్డం సిగ్గుచేటని సిపిఎం, సిపిఐ పల్నాడు జిల్లాల కార్యదర్శులు గుంటూరు విజయ్ కుమార్, మారుతి వరప్రసాద్ అన్నారు. పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటప్పయ్య తీరును నిరసిస్తూ వామపక్షాలు స్థానిక కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో బుధవారం సమావేశం నిర్వహించాయి. ఈ సందర్భంగా విజయ్‌కుమార్, మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ డిఇఒ వంటి కొంతమంది అధికారులను ప్రభుత్వమే ప్రోత్సహిస్తున్నట్లు ఉందని అన్నారు. తానే సిఎంను అయితే ఉపాధ్యాయులకు 70

▸ 2లో

గ్రూపు రుణం చెల్లిస్తేనే తనఖా బంగారాన్నిస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

గ్రూపునకు సంబంధం లేదని అని చెప్పారు. అయినా బ్యాంకర్లు అంగీకరించలేదు. గ్రూపు సభ్యులు బకాయి ఉన్న కారణంగా గ్రూపు సభ్యుల అందరి ఖాతాలనూ సీజ్ చేశామని, ఈ మేరకు నోటీసులనూ వారికి పంపించామని బ్యాంకర్లు చెబుతున్నారు. సీజ్ చేసిన ఖాతాల్లో లావాదేవీలు జరగవని అన్నారు. దీనిపై బాధిత మహిళ మాట్లాడుతూ ఖాతాలు సీజ్ అయినప్పుడు తన వద్ద పెండింగ్ పేరుతో నగదు ఎలా వసూలు చేశారని ప్రశ్నించారు. చైనుకు సంబంధించి వేలం నోటీసు ఇచ్చారని, ఆర్థిక ఇబ్బందుల వల్ల దాన్ని వినిపించుకుని అమ్ముకోవడానికి అప్పుచేసి వడ్డీకి డబ్బులు తెచ్చానని, కనీసం వాటినైనా ఇవ్వాలని కోరుతున్నారు.

డిఇఒ వ్యాఖ్యలు సిగ్గుచేటు

(మొదటి పేజీ తరువాయి)

శాతం జీతాల్లో కోత విధిస్తానని వ్యాఖ్యానించడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. డిఇఒ తీరు మారకుంటే వామపక్షాలూ ఉద్యమిస్తాయన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోట్లాడటమే కాదు కాళ్లు పట్టుకోవడం కూడా నేర్చుకోవాలి.. అని మంత్రి బొత్స సత్యనారాయణ గతంలో వ్యాఖ్యానించారని, ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వం బలపర్చిన వారిని గెలిపించాలంటూ ఒత్తిడి చేస్తున్నారని విమర్శించారు. ఉద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎమ్మెల్సీ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కల్పలతారెడ్డి మళ్లీ ఇప్పుడు ఓట్ల కోసం ఎలా ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. మేధావులు, విద్యావంతులు చట్టసభలకు ఎన్నికైతే ప్రజలు, ఉద్యోగుల పక్షాన మాట్లాడతారని, ప్రభుత్వానికి మంచి సలహాలు, సూచనలు ఇస్తారని చెప్పారు. అయితే వారు ప్రశ్నిస్తారనే భయంతో వారు ఎన్నికవకుండా ప్రభుత్వం యత్నిస్తోందని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.గోపాలరావు మాట్లాడుతూ వైసిపి చెప్పే మాటలకు చేసే పనులకు పొంతనలేదన్నారు. అధికారం చేపట్టిన వారంలోగా సిపిఎస్‌ను రద్దు చేస్తానని హామీనిచ్చి నాలుగేళ్లయినా రద్దు చేయలేదని గుర్తు చేశారు. గురువారం నుండి జెఎసిలు నిర్వహించే దశలవారీ పోరాటాలకు వామపక్షాల మద్దతు ఉంటుందని ప్రకటించారు. సమావేశంలో సిపిఎం నాయకులు డి.శివకుమారి, షేక్.సిలార్ మసూద్, కె.రామారావు, మహబూబ్ హుస్సేన్, సిపిఐ నాయకులు కె.రాంబాబు, వై.వెంకట్ పాల్గొన్నారు.



కార్మికునికి ఆర్థిక సహాయం అందజేస్తున్న వైసిపి నాయకులు

భవన నిర్మాణ కార్మికునికి ఎమ్మెల్యే సాయం

ప్రజాశక్తి -దుగ్గిరాల

మండలంలోని చింతలపూడి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు మల్లవరపు శివాంజనేయులుకు మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి వైసిపి నాయకుల ద్వారా రూ. 25వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. భవన నిర్మాణ కార్మికుడైన శివాంజనేయులు పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు రెండో అంతస్తు పై నుండి కింద జారిపడి తీవ్రంగా గాయాలపాలయ్యాడు. కాళ్లు చేతులు చచ్చుపడ్డాయి. దీంతో పనికి వెళ్లలేకపోవడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి ద్వారా రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని పంపించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు షేక్ జానీ భాష, కోటి యాదవ్, డి లక్ష్మయ్య ,డి శ్రీనివాసరావు, మెరుగ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకును ముట్టడించిన మహిళలు

తమ ఖాతాల నుండి చెప్పకుండా రూ.2 వేలు కట్ చేసుకున్నారని ఆగ్రహం



బ్యాంక్ వద్ద బైటాయించిన డ్వాక్రా మహిళలు

ప్రజాశక్తి - నరసరావుపేట

తమ ఖాతాల నుండి కాజేసిన డబ్బును తక్షణమే తమ ఖాతాకు జమ చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని యలమంద గ్రామానికి డ్వాక్రా మహిళలు గ్రామమంలోని చైతన్య గ్రామీణ గోదావరి బ్యాంక్‌ను బుధవారం ముట్టడించారు. 400 డాక్రా గ్రూపులకు చెందిన ఖాతాల నుండి ఒక్కొక్క గ్రూప్‌నకు రూ.2 వేల చొప్పున తమకు తెలియకుండా డ్రా చేసుకున్నారని మేనేజర్‌ను నిలదీశారు. అయితే ఆ రెండు వేలతో తమకు సంబంధం లేదని, డ్వాక్రాకు సంబంధించిన అధికారులతో మాట్లాడి చెబుతామని మేనేజర్ సమాధానమిచ్చారు. దీంతో మహిళలు ఆందోళన విరమించారు.

భయపడే రోజులు పోవాలి

(మొదటి పేజీ తరువాయి)

వాటి నివారణకు ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోవడం లేదని చెప్పారు. గుజరాత్‌లో బిల్కిస్ బానోను అత్యాచారం చేసిన వారిని ఇటీవల విడుదల చేశారని, ఇది అత్యంత దుర్మార్గమైన చర్యని మండిపడ్డారు. సినిమాల్లో, ఆన్‌లైన్‌లో అశ్లీల చిత్రాలు, ప్రకటనల వల్ల మహిళలపై అఘాయిత్యాలు మరింత పెరుగుతున్నాయని అన్నారు. మరోవైపు ధరల రూపంలో ప్రజలపై ప్రభుత్వాలు వేస్తున్న భారాల ప్రతికూల ప్రభావాలు మహిళలపైనే అధికంగా ఉంటున్నాయని చెప్పారు. ఉపాధి హామీ చట్టాన్ని సైతం కేంద్రం నిరుగారుస్తోందని, దీంతో మహిళలు మహిళలు సరైన తిండికీ నోచక రోగాల బారిన పడుతున్నారని చెప్పారు. అనేక పోరాటాల ఫలితంగా 18 పనిగంటల విధానం రద్దయ్యి 8 గంటల పని విధానం వచ్చిందని, ఈ పోరాటాల స్ఫూర్తితో నేటి మహిళలు ఐక్యమై హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఐద్వా గుంటూరు జిల్లా అధ్యక్షులు పద్మ మాట్లాడుతూ అనేక పథకాల అమలులో మహిళలు కీలకంగా వ్యవహరిస్తున్నారని, ఈ నేపథ్యంలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళల రక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ ఆమోదించాలన్నారు. అనంతరం బాలలు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మహ్మద్ కరిముల్లా, సర్పంచ్ వై. చంద్రదుర్గా భవాని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు, న్యాయవాది వై.స్టాలిన్, నాయకులు వై.బ్రహ్మేశ్వరావు వై.జయలక్ష్మి, వై.తనూజ వి.సాంబశివరావు, పాములు పాల్గొన్నారు.



హోలీ జరుపుకుంటున్న చిన్నారులు

ఘనంగా హోలీ వేడుకలు

ప్రజాశక్తి -పెదనందిపాడు రూరల్.

పెదనందిపాడులో వేకువ జామునే చిన్నారులు హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగు నీళ్ళతో ఒకరిపై ఒకరి చల్లుకుంటూ సందడి చేశారు .ఈ కార్యక్రమంలో చిన్నారులు ఈశ్వర్, సోహెల్, మాధుర్య , కపాసాక్షి,విద్యాధర్,జ్యోతిర్మయి,గౌతమి,జోషి పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థి అదృశ్యం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్



తొమటం ఏసు

మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం బసవతారక నగర్‌కు చెందిన ఓ పదో తరగతి విద్యార్థి అదశ్యమైన ఘటన చోటు చేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం... బసవతారక నగర్‌కు చెందిన తొమటం ఆనందరాజు– భూలక్ష్మి దంపతుల కుమారుడు తొమటం ఏసు నగర పరిధిలోని పెనుమాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం తన సోదరుని తో కలిసి సరదాగా ఇంట్లోనే ఆట ఆడుతుండగా గమ్ము బాటిల్ కిందపడింది. దీంతో తల్లి భూలక్ష్మి మందలించించగా మనస్థాపం చెందిన ఏసుబాబు అదేరోజు మధ్యాహ్నం 2:30 సమయంలో అలిగి ఇంట్లో నుంచి ఎటో వెళ్లిపోయాడు. రాత్రి సమయమైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు తమ కుమారుడు ఏసుబాబు ఆచూకీ కోసం వెతికినా కనిపించలేదు. తమ కుమారుని అదృశ్యంపై మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

ఉగాదికైనా గృహం సిద్ధమయ్యేనా?

(మొదటి పేజీ తరువాయి)

దీనికోసం అధికారులు, ప్రజాప్రతినిధులు హడావుడు చేస్తున్నా లబ్ధిదారుల్లో మాత్రం ఉత్సాహం కొరవడింది. ప్రభుత్వం ఇచ్చే చాలీచాలని ప్రోత్సాహకాలే ఇందుకు కారణమని ఇటీవల సిపిఎం చేపట్టిన సర్వేలోనూ తేటతెల్లమైంది. కనీసం రూ.5 లక్షలుంటేనే పటిష్ట నిర్మాణానికి వీలవుతుందనే అభిప్రాయాలు లబ్ధిదారుల నుండి వ్యక్తమమయ్యాయి. అయితే అంత స్తోమత తమకు లేదని వారు చెప్పారు.

మొత్తం ఐదు లేఔట్లలో కలిపి 2228 మంది మాత్రమే నిర్మాణాలు చేపట్టారు. ఉగాది నాటికి అంటే మరో రెండు వారాల్లో అవన్నీ పూర్తయ్యే పరిస్థితి లేదు. అయితే లక్ష్యానికి అనుగుణంగా 1038 గృహ నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తి చేయాల్సి ఉండగా, అధికారుల గణాంకాల ప్రకారం ఇప్పటికి వాటిలో 50 శాతమే పురోగతి ఉంది. మిగిలిన 50 శాతం ఉగాదినాటికి పూర్తవడా దాదాపు అసాధ్యంగానే కనిపిస్తోంది. ఇదిలా ఉంటే ఉగాది నాటికి పూర్తిచేయాల్సిన గృహనిర్మాణాలు, నిర్దేశించన లక్ష్యాలపైనా అధికారుల్లో భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. గృహనిర్మాణ శాఖ డిఇ 1038 గృహాలు ఉగాది లక్ష్యంగా చెబుతుంటే, ఏఈ 800 గృహాలే అని చెబుతుండడం గమనార్హం.



ఉగాది రోజు ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న ఇల్లు

లే ఔట్లలో అరకొర వసతులు

ఇళ్ల నిర్మాణాలకు యూనిట్ ధరను రూ.1.80 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించింది. వీటిలో ఒక్కో ఇంటికి 20 టన్నుల ఇసుక, 90 బస్తాల సిమెంట్, 485 కిలోల ఇనుము, కిటికి, తలుపుల ఫ్రేమ్స్, బాత్‌రూమ్ షట్టర్ వగైరా ఉన్నాయి. దీనికి అదనంగా డ్వాక్రా మహిళలకు బ్యాంకు రుణాలు ఇప్పిస్తామని అధికారులు చెబుతున్నారు. అయితే లేఔట్లలో వసతుల లేమితో కాంట్రాక్టర్లు, లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రహదార్లు సరిగా లేక నిర్మాణ సామగ్రిని తరలించే సందర్భంలో వాహన రాకపోకలకు అవస్థ పడాల్సి వస్తోంది. అత్యధికంగా తొలివిడతలో 3333 ప్లాట్లు కేటాయించిన బుర్రిపాలెం లేఔట్‌లో ఆరుగురు కాంట్రాక్టర్లు పనులు దక్కించుకున్నారు. వీరిలో కొందరు ఇప్పటికీ పనులు ప్రారంభించలేదని, నీటి వసతి నిమిత్తం 14 మోటార్లు కేటాయించినా వాటిని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవటంతో నీటి సమస్య అధికంగా ఉందని లబ్ధిదారులు చెబుతున్నారు. జగనన్న కాలనీ గృహ నిర్మాణాలకు ఒక్కో యూనిట్‌కు 20 టన్నులు ఇసుకను ఉచింతంగా అందిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. లబ్ధిదారుకు ఐదు టన్నుల చొప్పున నాలుగు కూపన్లు ఇస్తే, ఇసుకను లబ్ధిదారే తెప్పించుకోవాలి. ప్రస్తుతం నిర్మాణాలు జరగుతున్న ప్రాంతంలో ఇసుక తరలింపుకు బాడుగ భారం అధికమవుతోందని లబ్ధిదార్లు వాపోతున్నారు. దాదాపు రూ.6 వేల వరకూ బాడుగకే చెల్లించాల్సి వస్తోందని అంటున్నారు.

పనులు వేగవంతం చేశాం

ఎమ్‌డి రఫీ, డిఇ, గృహ నిర్మాణ శాఖ, తెనాలి.

తొలివిడతగా ఐదు లేఐట్లలో 10,225 గృహాలు మంజూరయ్యాయి. వీటిలో 2228 గృహాలకు గ్రౌండింగ్ పూర్తయ్యింది. ఉగాది లక్ష్యం 1038 గృహాలు. అంటే మొత్తం తొలివిడతలో ఐదు లేఔట్లలో మంజూరైన గృహాల్లో పదిశాతం. దానికి అనుగుణంగా పనులు సాగుతున్నాయి. ఇప్పటికి 50 శాతం పనులు పూర్తయ్యాయి. ఉగాది నాటికి మిగిలిన 50 శాతం పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నాం.

ఉగాది లక్ష్యం 800 గృహాలు..

బి.పిచ్చయ్య, ఎఇ, గృహ నిర్మాణ శాఖ, తెనాలి అర్బన్.

పట్టణంలోని మొత్తం ఐదు లేఔట్లలో ఉగాది గృహనిర్మాణాల లక్ష్యం 800, వాటిలో ఇప్పటికే 400 గృహాలు పూర్తయ్యాయి. మిగిలిన 400 గృహాల నిర్మాణ పనులు వివిద దశల్లో ఉన్నాయి. వాటిని కూడా ఉగాది నాటికి పూర్తి చేస్తాం. గృహనిర్మాణానికి సంబంధించి ప్రత్యేక అధికారులు, నోడల్ ఆఫీసర్లు, గృహనిర్మాణ శాఖ సమిష్టిగా లబ్ధిదారులను అప్రమత్తం చేస్తూ లక్ష్యానికి అనుగుణంగా పనిచేస్తున్నాం.

గంజాయి విక్రేతల్లో ఒకరు అరెస్ట్ - ఇద్దరు పరారీ



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ, వెనుక వరుసలో నిందితుడు(ముసుగులో)

ప్రజాశక్తి–తెనాలిరూరల్

చెడు వ్యసనాలకు బానిసలై అడ్డదారుల్లో డబ్బు సంపాదించేందుకు సుళువైన మార్గంగా గంజాయి విక్రయాన్ని ఎంచుకున్న యువకుడిని రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక రూరల్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం డిఎస్పీ కె.స్రవంతిరాయ్ వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. పల్నాడు జిల్లా, ఈపూరు మండలం, అగ్నిగుండాల గ్రామానికి చెందిన కైపు నాగార్జున రెడ్డికి గంజాయి సేవించే అలవాటుంది. గుంటూరులో ఉద్యోగం చేస్తూ అతని బావ మేడగం రమణారెడ్డి, అతని మిత్రుడు లిఖిత్ కుమార్‌తోకలిసి రూములో ఉంటున్నారు. ముగ్గురూ కలిసి గంజాయి సేవిస్తూ, దానినే అదాయ వనరుగా ఎంచుకున్నారు. విశాఖపట్టణం జిల్లా కొండ ప్రాంతాల్లో నివసించే వెనుకబడిన జాతుల వారి నుంచి గంజాయిని చౌకగా కొనుగోలు చేయటం, దానిని రూ.50కి చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. పగడ్బందీ సమాచారంతో నిఘా ఉంచిన రూరల్ సిఐ కె.శ్రీనివాసరెడ్డి రూరల్ ఎస్‌ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు బృందం మంగళవారం నాగార్జున రెడ్డి దుగ్గిరాల మండలం చింతలపూడిలోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలకు గంజాయి విక్రయించేందుకు వస్తున్నట్లు నిర్ధారించుకున్నారు. నిందితుడు గుంటూరు నుంచి బస్సులో బయలుదేరి నందివెలుగు జంక్షన్‌లో దిగగానే అదుపులోకి తీసుకుని బ్యాగును తనిఖీ చేసి, అతని నుంచి లభ్యమైన 1200 గ్రాములు గంజాయిని సీజ్ చేశారు. నాగార్జునరెడ్డిని అరెస్ట్ చేశారు. ఈ తతంగంలో భాగస్వాములైన మేడగం రమణారెడ్డి, లిఖిత్ కుమార్ పరారీలో ఉన్నారని, వారిని కూడా అరెస్ట్ చేస్తామన్నారు. గంజాయి విక్రేతలపై నిఘా ఉంచి చాకచక్యంగా పట్టుకున్న రూరల్ సిఐ. ఎస్‌ఐ, హెడ్ కానిస్టేబుల్ పి.మణికుమార్, పిసి పి.శ్రీనివాసులు, ఎం.రాము, వై.గోపాల కృష్ణలను డిఎస్పీ అభినందించారు.

హోలిలో ఘర్షణ

ప్రజాశక్తి–దుగ్గిరాల: మండల కేంద్రంలో దుగ్గిరాలలోని సుగాలి కాలనీలో మంగళవారం రాత్రి జరిగిన హోళీ పండుగలో అపశృతి చోటు చేసుకుంది. కాలనీకీ చెందిన ఇద్దరు యువకులపై స్థానికులైన మరో ఇద్దరు యువకులు దాడి చేయడంతో గాయపడ్డ ఇరువురు ఆసు పత్రిలో చికిత్స పొందుతున్నారు. పెయింటర్ పని చేసుకునే యువకులు కూలి డబ్బుల విషయంలో గొడవ పడ్డారు. ఆరావత్ రామచంద్రనాయక్ అరావత్ చంద్రశేఖర నాయక్ అనే యువకులు దాడి చేయగా బాణావత్ హనుమంత నాయక్ నేనావత్ రామాం జనేయ నాయకులు ప్రస్తుతం తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అతని కుడివైపు చెవి వద్ద గాయమైనట్లు తెలిసింది. దుగ్గి రాల ఎస్సై ఎ. శ్రీనివాస్‌రెడ్డి కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి – నకరికల్లు: పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ ప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం గుండ్లపల్లి అంబేద్కర్ కాలనీ చివరి పొలాల్లో పేకాట ఆడుతున్న ఐదుగురి అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 2010 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఏ ఎస్ ఐ ప్రసాద్ తెలిపారు.

రాజుపాలెం నూతన ఎస్‌ఐగా నారాయణ

ప్రజాశక్తి, రాజుపాలెం



రాజుపాలెం పోలీస్ స్టేషన్ నూతన ఎస్‌ఐగా ఎమ్. నారా యణ బుధవారం భాత్య తలు చేపట్టారు. ఇప్పటి వరకు ఉన్న ఎస్సై షఫీ సీసీఎస్ కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై నారా యణ మాట్లా డుతూ పెండింగులో ఉన్న కేసు లను పరిస్కరి స్తానని మండలంలో లా అండ్ ఆడర్ ను అమలు చేస్తానని తెలిపారు.



మాదలలో ఫుట్‌బాల్ లీగ్ మ్యాచ్‌లు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

పల్నాడు జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ అండర్-14 సంవత్సరాల బాలుర,బాలికల విభాగం లీగ్ మ్యాచ్ లు మండలంలోని మాదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా ప్రాంగణంలో బుధవారం జరిగాయి.ఈ లీగ్ మ్యాచ్ లలో పాల్గొన్న క్రీడాకారులకు మాదల పుట్ బాల్ క్లబ్ అధ్యక్షుడు మాదల గ్రామ ఉప సర్పంచ్ యలవర్తిపాటి సైదా ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించారు.ఈ లీగ్ మ్యాచ్ లకు జిల్లా నుంచి 8 క్లబ్స్ కు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ పుట్ బాల్ క్రీడల ఉమ్మడి,గుంటూరు జిల్లా అధ్యక్షుడు కుమ్మరి క్రాంతి కుమార్ పాల్గొన్ని మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో పుట్ బాల్ క్రీడా అభివద్ధి చేయుట కోసం ప్రతి ఆదివారం జిల్లాలోని వివిధ కేంద్రాలలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ బాలుర, బాలికల విభాగంలో లీగ్ మ్యాచ్ లు జరుపుతామనీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో పుట్ బాల్ క్రీడా డెవలప్మెంట్ కోసం ఏలూరు ఎంపి.కోటగిరి శ్రీధర్ బాగా కషి చేస్తున్నారన్నారు. ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్ ఆధ్వర్యంలో జిల్లాలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి దుర్గా మోహన్, గ్రామ వైసీపీ నాయకులు కానాల పుల్లారెడ్డి, నాగిరెడ్డి, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ చిమటా శ్రీను, ఎంపిటిసి గోగుల అంజిబాబు, పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ అసిస్టెంట్ సెక్రటరీ రామిరెడ్డి, పుట్ బాల్ అసోసియేషన్ కోఆర్డినేటర్ విజయ కుమార్,మాదల హైస్కూల్ పిడి ఎండి రియాజ్ హోలీ ఫ్యామిలీ హైస్కూల్ పిడి అచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హోలీ వేడుకల్లో వైవి ఆంజనేయులు

ప్రజాశక్తి-వినుకొండ

పట్టణం కారంపూడి రోడ్డులో నియోజకవర్గ సుగాలీలు హెూళీ పండుగను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పలనాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజ నేయులు వేడుకల్లో పాల్గొన్నారు. సుగాలిలా ఆరాధ్యదైవం 'సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్" స్మరించుకుంటు ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ ఎం.దారు నాయక్. మండల పార్టీ అధ్యక్షుడు జరపాల గోవింద నాయక్ ,హనుమా నాయక్,సక్రు నాయక్,కోటా నాయక్,గుండె నాయక్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అమరావతి ఆలయానికి హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి-అమరావతి



మండల కేంద్రమైన అమరావతిలోని అమ రేశ్వ రుని బుధవారం రాష్ట్ర హైకోర్టు జడ్జి బి.శ్యాం సుందర్ కుటుంబ సమే తంగా స్వామివారిని దర్శించు కున్నారు . వారు ఆలయ మర్యా దలతో వారికి స్వాగతం పలి కారు. అభిషేకము, కుంకుమ పూజలు నిర్వ హించారు. అనంతరం వేద పండితులచే వేద ఆశీర్వచనం, స్వామి వారి శేష వస్త్రం, స్వామి వారి ప్రసాదం అందజేశారు.

కుటుంబ వ్యవస్థలో మహిళ పాత్ర కీలకం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కుటుంబ వ్యవస్థలో మహిళ పాత్ర కీలకమని, బిడ్డలకు జన్మ నిచ్చిన స్త్రీ త్యాగ మూర్తి అని సత్తెనపల్లి ఆర్డీఓ బిఎల్ఎన్ రాజకుమారి అన్నారు. బుధవారం స్థానిక మదర్ థెరిసా ఆసుపత్రిలో జరిగిన అం తర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముం దుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక పేద కుటుంబాల్లో తమ ఇబ్బందులను, సమస్యలను భరించి, బిడ్డలకు జన్మనిచ్చి, వారికి చదువులు, సత్ప్రవర్తనను నేర్పించి వారిని ఉన్నతంగా తీర్చి దిద్దడంలో మహిళ కృషి అద్భుతమని కొనియాడారు. అన్ని రంగాల్లో పురుషుడికి తీసిపోని విధంగా మహిళ రాణిస్తోంద న్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పట్టణ కార్యదర్శి గద్దె ఉమశ్రీ మాట్లాడుతూ సమాజం ఎంతగా అభివృద్ధి చెందినా నేటికీ మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు జరుగు తూనే ఉన్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. వాటినిఅరికట్టేందుకు తీసుకొచ్చిన చట్టాలు అమలు చేయడంలో ప్రభుత్వా లకు చిత్తశు ద్ధి కొరవడిందని విమర్శించారు. ఫలితంగా



రెంటచింతలలో

దాడులకు అత్యాచారా లకు గురైన మహి ళలు అవమానంతో, సిగ్గుతో తలదిం చుకొని చీకటి గదిలోనే మగ్గుతుంటుంటే, దోషులు నిస్సిగ్గుగా, బహిరంగంగా తిరుగు తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభు త్వాలు చట్టాలను అమలు జరిపి మహి ళలకు రక్షణ కల్పించాలని కోరారు. ఎక్సైజ్ ఎస్ఐ తులసి మాట్లాడుతూ నేడు మహిళ లు సామా జికంగా, రాజకీయంగా, ఆర్థిక ంగా రాణి స్తున్నప్ప టికీ అనేక మంది మహిళలు అనేక సమస్యల్లో మగ్గుతున్నా రని అన్నారు. అలాంటి మహిళలు తమ సమస్యలను నిర్భయంగా చెప్పు కొని వాటి పరిష్కారం వైపు పయనించాలని సూచిం చారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది పూదోట రాజు, మదర్ థెరిసా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగోతు ప్రకాష్ రావు, డాక్టర్ అనిత, డాక్టర్ అనూష, డాక్టర్ దిలీప్, సుజాత లు పాల్గొన్నారు. **నరస రావుపేట:**మహిళల్లో చైతన్యం నింపడం ద్వారానే మహిళలపై వివక్ష రూపు మాపేం దుకు అవకాశం ఉంటుం దని శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి అన్నారు. స్థానిక పల్నాడు విజ్ఞాన కేంద్ర ప్రాంగణ ంలో 'మహిళలు - అసమానతలు' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సద స్సుకు యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు ఎ.బాగేశ్వరిదేవి అధ్య క్షత వహించారు. శివకుమారి మాట్లా డుతూ మహిళలపై ఇంకా వివక్ష పోలేదని, ఆడపిల్లలను గర్భంలోనే చిదిమేస్తున్నారని అన్నారు. పుట్టిన తర్వాత చంపేసేందుకు కూడా వెనుకాడడం లేదన్నారు. ప్రభుత్వం మహిళల రక్షణకు సంబంధించిన చట్టా లను సమర్థవంతంగా అమలు చేయ లేక పోతోందని విమర్శించారు. ఐద్వా, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ, యుటిఎఫ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఐక్యంగా ఉండి మహిళలపై జరుగుతున్న దాడులను సమర్థవంతంగా ఎదుర్కోవాలన్నారు. మహిళలు పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు చేసి హక్కులను సాధించుకోవాలని సూచించారు. యుటి ఎఫ్ జిల్లా సహాధ్యక్షు రాలు ఎ.భాగ్యశ్రీ దేవి మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం వలన బాలికల చదువుకు ఆటం కం కలిగే ప్రమా దం పొంచి ఉందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపా ధ్యక్షులు గుంటూరు విజయకుమార్ , అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి, మహిళా సంఘం జిల్లా ఉపా ధ్యక్షురాలు గద్దె ఉమశ్రీ, జిల్లా ప్రధాన కార్య దర్శి గుంటుపల్లి రజిని, యుటిఎఫ్ ఉపా ధ్యాయులు పద్మ, అంగన్వాడి వర్కర్స్ నిర్మల, సాయికుమారి ఆశా వర్కర్లు పాల్గొ న్నారు. **నాదెండ్ల:** మండల కేంద్రమైన నాదెండ్లలో ఐద్వా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చాగంటి అమరమ్మ మాట్లాడుతూ మహిళా సంఘం బలపడితేనే సమస్యలు తీర తాయని అన్నారు. కార్యక్రమంలో పేర ంబోయిన వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ విల్సన్ జగన్నాథమ్మ, రావమ్మ, వెంకమ్మ, ఎల్లమ్మ, మాణిక్యమ్మ పాల్గొన్నారు. మరో కార్య క్రమంలో పాల్గొన్న నాదెండ్ల తహ శీల్దార్ ఎవి రమణ పాల్గొన్నారు. మహి ళలు అన్ని రంగాల్లో ధైర్యంగా ముందుకెళ్లేం దుకు సమిష్టి కృషి ఎంతో అవసరమని సూచిం చారు. **రెంటచింతల:** స్థానిక సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంత ర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపిపి దాసరి చౌడేశ్వరి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించాల న్నారు. కార్య కమంలో సర్పంచ్ పూజల పుష్పావతి రామ య్య, యుటిఎఫ్ నాయ కులు చిన్నమ్మ , వసంతకుమారి, రాణి, రాజకుమార్ లింగా రెడ్డి, సాగర్ బాబు, నాసరయ్య పాలొ న్నారు. రెంట చింతల లోని మండల పరి షత్ కార్యాలయంలో నిర్వహించిన కార్య



సత్తెనపల్లిలో..

క్రమంలో గురజాల అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ.మధు లత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి దాసరి చౌడేశ్వరి, సర్పంచ్ పూజల పుష్ప వతి రామయ్య తదితరులు పాల్గొన్నారు. **మాచర్ల:** స్థానిక పురపాలక సంఘం కార్యా లయంలో కమిషనర్ రమణబాబు అధ్య క్షతన మహిళా దినోత్సవ వేడుకలు జరి గాయి. సబ్ రిజిస్ట్రార్ బత్తుల ప్రశాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బి.మంగమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి న్యాయ మూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కృష్ణవేణి జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ మాచర్ల శాఖ ఆధ్వర్యంలో మహిళా దినో త్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జెడ్పి బాలికల పాఠశాల హెచ్ఎం ఐవి నాగమణి, మహిళా కౌన్సిలర్లు పాల్గొ న్నారు. **రాజుపాలెం:** మండలంలోని కొండమోడు వీరమ్మ కాలనీలోని దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా రాజుపాలెం జడ్పిటిసి దొంతిరెడ్డి సునీత లక్ష్మీరెడ్డి హాజరయ్యారు. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలను అంది



నరసరావుపేటలో..

స్తున్న మహిళలకు చిరు సత్కారం చేసి సర్టిఫికెట్లు అందజేశారు.కార్యక్రమంలో శరణి సపోర్ట్ ఫౌండర్ చైర్మన్ తాళ్లూరి రమాదేవి పాల్గొన్నారు. **రొంపిచర్ల:** మం డలంలోని ప్రభుత్వ కార్యా లయాల్లో పని చేసే మహిళా ఉద్యోగులను సన్మా నించారు. విప్పర్లలోని ఎస్సి కాల నీలో జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. స్థానిక ఎస్ బి ఐ బ్యాంకు మేనేజర్ నాగలక్ష్మీ ని గ్రామ పెద్దలు, డ్వాక్రా మహిళలు ఘనంగా సన్మానించారు. **వినుకొండ:** స్థానిక ఎపిఎస్ఆర్ టిసి డిపోలోని ట్రాఫిక్ ఇన్ ఛార్జ్ కార్యా లయంలో ఎన్ఎం యూ ఆధ్వ ర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా పట్టణ ఎస్ఐ రాజ్యలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భం గా మహిళా కండక్టర్లు పివి రమణ, గురులక్ష్మి, రేవతి, కీర్తి,శోభ , నీలిమ, పద్మ, ఎర్నింగ్ ఇన్‌ఛార్జి మల్లేశ్వరి లను సన్మాని ంచారు. కార్య క్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ ఎం.సుగుణ, డిపో అధ్యక్షులు ఆర్. శ్రీను, తదితరులు పాల్గొన్నారు.స్థానిక బార్ అసో సియేషన్ హాల్‌లో నిర్వ హించిన కార్య కమానికి హెల్త్ డిపార్టుమెంట్ ఉద్యోగి నాగవాణి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పట్టణ ఎస్సై రాజ్యలక్ష్మి పాల్గొ న్నారు. ఈ కార్యక్రమం ఎఐసిసి టియు , సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో జరిగింది. ప్రముఖ న్యాయ వాది పీజే లోకా పాల్గొన్నారు. విను కొండలోని మున్సి పల్ ఆఫీస్ ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యుడు, సీనియర్ న్యాయవాది కట్టా కాళిదాస్ ఆధ్వ ర్యంలో మహిళాదినోత్సవ వేడుకలు నిర్వ హిం చారు. వినుకొండలోని శివయ్య భవన్‌లో ఎఐటియుసి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళా సమాఖ్య నాయకురాలు మాదాసు ఝాన్సీ రాణి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి మహిళా సమైక్య నాయకురాలు వేల్పూరి రాజేశ్వరి మాట్లాడారు. స్థానిక గీతాంజలి స్కూల్స్‌లో నిర్వహించిన కార్య క్రమానికి మున్సి పల్ చైర్ పర్సన్ షకీలా ముఖ్యఅతిథిగా విచ్చేశారు. **విజయపురి సౌత్:** మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జడ్జి మధు బాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహిళలకు న్యాయ అవ గాహన కార్య క్రమం నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ గా సీని యర్ న్యాయవాది కట్టా కాళిదాసు హాజరయ్యారు. సీనియర్ న్యాయవాది ఎస్ బిఎస్ ఝాన్సీ, ఎంపిపి బూడిద మంగమ్మ, ప్రభుత్వ న్యాయ వాది జి వెంకటేశ్వర్లు, డ్వాక్రా ఏరియా కోఆరి ్డనేటర్ శ్రీలక్ష్మీ, మెట్టు గోవిందరెడ్డి పాల్గొ న్నారు. **అమరావతి:** స్థానిక గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన కార్య క్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ రత్న కుమా ర్ పాల్గొన్నారు. జన చైతన్య సమితి నైపు ణ్యాభి . వృద్ధి శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ధరణి కోట సర్పంచ్ పావని, మాజీ ఎంపి టిసి షేక్ ముంతాజ్‌లను సన్మానించారు.



మాచర్లలో..



నాదెండ్లలో..



వినుకొండలో..



వడ్డేశ్వరంలో మాట్లాడుతున్న దొంతిరెడ్డి శ్రీనివాస కుమారి



తుళ్లూరులో ప్రదర్శన నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు

మహిళల హక్కుల కోసం పోరాడాలి

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్:ప్రస్తుత తరుణంలో మహిళా సమస్యల పరిష్కరించుకునేందుకు మహిళలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దొంతి రెడ్డి శ్రీనివాస్ కుమారి అన్నారు. బుధవారం రాత్రి ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఐద్వా తాడేపల్లి మండల అధ్యక్షురాలు కారసాల స్వాతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుమారి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళుతున్నా, పని ప్రదేశాలలో లైంగిక దాడులు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు. అణిచివేతకు గురికాకుండా మహిళా సమస్యల పరిష్కరించుకునేందుకు ఐక్యంగా మహిళలు పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి పల్లె కృష్ణ, మహిళా సంఘం నాయకురాలు ఎస్కే ఖాసిం భి, ఆగ్నేశమ్మ, వి దీనమ్మ, పద్మ, స్వాతి, చిన్ని హజారాభి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు. **మంగళగిరి:**మహిళలు తమ హక్కులను కాపాడుకోవడానికి మహిళలు సంఘంగా ఏర్పడి సంఘటితంగా ఉండి ఉద్యమించాలని సిఐటియు నాయకులు జెవి రాఘవులు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని 4వ వార్డు ఐద్వా ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఐద్వా నాయకురాలు జే. బ్రాహ్మణి అధ్యక్షత వహించారు. రాఘవులు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మహిళల కొరకు అనేక చట్టాలు చేసినప్పటికీ నిరుపయోగంగా ఉన్నాయని అన్నారు. పాలకుల విధానంలోనే మహిళల పట్ల వివక్షత కనపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు టి. శ్రీరాములు, ఆర్ వేణు, జ. నాగేశ్వరావు పాల్గొన్నారు. **ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో ..** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి పాల్గొని ప్రసంగిస్తూ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. వైసిపి నాయకులు మునగాల మల్లేశ్వరరావు, ఈ. డేవిడ్ రాజు, శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్ పర్సన్ నేరెళ్ల లక్ష్మీ రాధిక, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.**బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..**మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే సమాజం అభివృద్ధి అవుతుందని డిఐజి బి.రాజకుమారి అన్నారు. బీసీ సంక్షేమ సంఘం మంగళగిరి నియోజకవర్గ కమిటీ, విజయ హెల్త్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పట్టణంలోని రాయల్ బాన్ పెట్ హాల్లో జరిగాయి. ఈ కార్యక్రమానికి పట్టణ బీసీ మహిళా సంఘం నాయకురాలు కే స్వాతి అధ్యక్షత వహించారు. మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పి విజయలక్ష్మి, ఏపీపీ ఎన్ నాగమణి, డెంటల్ వైద్యురాలు సిహెచ్ సుస్మిత, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే శంకర్రావు, జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.**పెదకాకానిలో ...** పెదకాకాని మండల కేంద్రంలో ఐద్వా, సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలు ప్రదర్శన నిర్వహించారు. ఐద్వా కార్యదర్శి జె. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మహిళలపై దాడులను అరికట్టాలని కోరారు. మహిళలపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నన్నపనేని శివాజీ, ఐద్వా నాయకులు షేక్ మరింబ, షేక్ రహిమ, షేక్ మీరా బి, ఎం సరోజినీ, ఎం మల్లేశ్వరి, ఆర్ మల్లేశ్వరి పాల్గొన్నారు. **తుళ్లూరు :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం అసెంబ్లీ హౌస్ కీపింగ్ కార్మికులు అసెంబ్లీ వద్ద నుండి మల్కాపురం సెంటర్ వరకు, తుళ్లూరులో పారిశుద్ధ్య కార్మికులు మెయిన్ బజారులో సిఐటియు, మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శనలు నిర్వహించారు. ప్రదర్శనలో అసెంబ్లీ హౌస్ కీపింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి బుజ్జి, కె గ్రేస్, శాంత, చిన్ని, నిర్మల, రాజమ్మ,సుజాత, పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు ఎన్. రేణుక, ఎన్. వీర్లంకమ్మ, కోటేశ్వరి, జ్యోతి,అక్కమ్మ,సత్యవతి, శిరీష,మేరీ,సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎం రవి, ఎం భాగ్యరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్త్రీలు అనేక రంగాలలో ముందంజ వేస్తున్నప్పటికీ ఇంకా వివక్షతను ఎదుర్కొంటూనే ఉన్నారని అన్నారు.**తెనాలి:** పట్టణంలోని చెంచుపేట సెంటర్ ఫర్ ఉమెన్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్థానిక కుమార్ కాలనీలో నిర్వహించిన వేడుకల్లో తొలుత కేక్ కట్ చేసి మహిళలకు పంచారు. అలాగే వారికి నూతన వస్త్రాలను బహూకరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ పీటర్ థామస్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. వారి స్వయం ఉపాదికి సంస్థ తరపున నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్‌పాల్, శిరీష జ్యోతి, మేరి తదితరులు పాల్గొన్నారు. **హెడ్ పోస్టాఫీస్‌లో ..**స్థానిక కొత్తపేట ప్రధాన తపాలా కార్యాలయం సూపరింటెండెంట్ కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డివిజినల్ పోస్టల్ సూపరింటెండెంట్ కొల్లూరు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ కేక్ కట్‌చేసి సిబ్బందికి పంచారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సాధికారత పై సూపరింటెండెంట్ వివరించారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. **టిడిపి కార్యాలయంలో ..**అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆపార్టీ మహిళా విభాగం నిర్వహించింది. తొలుత కృష్ణబలిజ పూసల ఫెడరేషన్ రాష్ట్ర



పెదకాకాని



మంగళగిరి



తెనాలి



గుంటూరు ఎస్‌టియు ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సత్కరిస్తున్న నాయకులు

మాజీ చైర్‌పర్సన్ కావేటి సామ్రాజ్యం మహిళా దినోత్సవం కేక్‌ను కట్ చేశారు. అనంతరం మహిళలంతా మహిళా ద్రోహి జగన్ అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. వివేకానందరెడ్డి హత్య కేసులో సొంత చెల్లికి అన్యాయం చేసిన జగన్ అని, వైసిపిలో సొంత చెల్లి షర్మిలకు అన్యాయం చేశాడంటూ ప్లకార్డులను ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎ. జయలక్ష్మి, కె. రమాదేవి, పరుచూరి రమ్య, జె.సుధామాధవి, దివి అనిత, ఎన్. విజయ. కె.కోటేశ్వరి పాల్గొన్నారు **తాడికొండ :**మహిళా రైతులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పిపిఎల్ కంపెనీ ప్రతినిధి అన్నారు. పొన్నెకల్లులో పిపిఎల్ కంపెనీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రఫీ మాట్లాడుతూ మహిళలు లేనిదే సమాజం లేదని అన్నారు. మహిళా రైతులను ఘనంగా సత్కరించి బహుమతులను అందజేశారు. సర్పంచ్ మరియమ్మ, ఆదర్శ మహిళా రైతులైన ఆర్.స్వర్ణకుమారి, కే రత్నకుమారి, సలర్‌బి ను సత్కరించారు. **తాడేపల్లి రూరల్:** కెఎల్ విశ్వవిద్యాలయంలో ఎన్‌సిసి 10వ బెటాలియన్ అద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బాలికలకు వ్యాస రచన, డ్యాన్స్, వంటి పలు రకాల పోటీలను నిర్వహించారు. అత్యంత ప్రతిభ కనబరచిన బాలికలకు బహుమతులను అందజేశారు. విద్యార్థి సంక్షేమ విబాగ అధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు గౌరవ అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంబిఎ విబాగ అదిపతి డాక్టర్ కె.హేమదివ్య,కామర్స్ డిప్యూటి విబాగ అదిపతి డాక్టర్ ఎస్.శాంతకుమారిలు , విశ్వవిద్యాలయ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో వైస్ చాన్సులర్ డాక్టర్ ఎన్. వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, . విద్యార్థి వ్యవహారాల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూత్ రమ్య, డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లాఖాన్, తదితరులు పాల్గొన్నారు.**పొన్నూరు రూరల్ :**పొన్నూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మ సేవా నిలయంలో వృద్ధులకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు తోట రాంబాబు మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వర్కింగ్ ప్రెసిడెంట్ టి. సురేంద్రనాథ్, షేక్ చాంద్ భాషా, పటాన్ మొహిద్దిన్ ఖాన్, ఎండి జిలాని, వెంకటేశ్వరరావుపాల్గొన్నారు. **పెదనందిపాడు రూరల్:** నేటి మహిళలు అన్ని బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్నారని రోటరీ క్లబ్ రీజినల్ చైర్మన్ అశోక పాఠశాల ఎండి. పోపూరి లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక అశోక పాఠశాలలో మహిళా కానిస్టేబుల్ వేముల రోజాని ఘనంగా సత్కరించారు. పాఠశాల డైరెక్టర్ నాగేశ్వరమ్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.**ఫిరంగిపురం :**ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వారికి పెద్దపేట వేశారని తాడికొండ నియోజకవర్గం సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తాడికొండ నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం మహిళ ఎంపీపీలు, జడ్పిటిసిలు ,ఎంపీటీసీలు, సర్పంచులులకు ఘన సన్మానం నిర్వహించి కేకును కట్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎంపీపీలు జడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు. **మంగళగిరి రూరల్:**నిర్మల ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రహమాన్ తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విజయవాడ సురక్ష హాస్పిటల్ ఆయుర్వేద డాక్టర్ రాజేశ్వరి,విశిష్ట అతిథిగా హాజరైన డాక్టర్ రమాదేవి లు పాల్గొని మాట్లాడారు. కళాశాల ప్రెసిడెంట్ సిస్టర్,సుందరి, సెక్రటరీ సిస్టర్ నిర్మల జ్యోతి, డాక్టర్ అంజన, మహిళా సంరక్షణ కళాశాల సమన్వయకర్త డాక్టర్ సుప్రియ, మంజుల, శ్రీ కళ, కృష్ణవేణి, డాక్టర్ పద్మావతి పాల్గొన్నారు **గుంటూరు :** దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిదని, అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు విశేష కృషిచేసి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో ఎనలేని పాత్ర పోషిస్తున్నారని ఎస్‌టియు గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు పేర్కొన్నారు. ఎస్‌టియు ల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్టియు భవన్, కంకర కుంటలో వేడుకలను ఎస్టియు రాష్ట్ర మహిళా కన్వీనర్ సిహెచ్ ఉమాదేవి. జిల్లా మహిళా కన్వీనర్ పి. రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.**ఎఎన్‌యు :**మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న విశిష్ట మహిళా పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. విజయవాడలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రప్రెస్ అకాడమి చైర్మన్ కె.శ్రీనివాసరావు గత 3 దశాబ్దాలుగా పాత్రికేయ రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ ప్రస్తుతం ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో పాత్రికేయ విద్యా విభాగాధిపతిగా ఉన్న డా.జి. అనితను సన్మానించారు.

5న జరిగే చలో ఢిల్లీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు గుంటూరు నగర పశ్చిమ కార్యదర్శి బి. ముత్యాలరావు పిలుపునిచ్చారు. బుధవారం గుంటూరు నగర ఆటో డ్రైవర్స్ యూనియన్ నగర కమిటీ సమావేశం అధ్యక్షులు షేక్.మస్తాన్ వలి అధ్యక్షతన బుధవారం స్థానిక బ్రాడీపేటలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించినసమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రవాణా రంగం వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. అందులో భాగంగానే చలో ఢిల్లీ కార్యక్రమంలో ఆటోడ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నిత్యం పెరుగుతున్న పెట్రోలు, డీజిలు ధరలు నియాంత్రించాలని, అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధర తగ్గినా మన దేశంలో ఆయిల్ ధరలు మాత్రం పెరుగుతూనే ఉన్నాయని, తద్వారా రవాణా రంగంపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. రాష్ట్రంలో జి ఓ నెంబర్ 21, ఇటీవల పెంచిన రోడ్ టాక్స్‌లతో రవాణా రంగాన్ని, ఆటో కార్మికులను సంక్షోభంలోకి నెట్టాయని చెప్పారు. సమావేశంలో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి జి. శంకర్, మరియదాసు, సునీల్, భాష, దుర్గారావు, శ్రీనివాసరెడ్డి, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ముత్యాలరావు

10న 'దర్పణం' పుస్తకావిష్కరణ - 'పాకుడురాళ్లు' నాటక ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు కళాపరిషత్ రజతోత్సవ ప్రత్యేక సంచిక 'దర్పణం' పుస్తకావిష్కరణ మహోత్సవం ఈనెల 10న సాయంత్రం 6.30 గంటలకు స్థానిక వెంకటేశ్వరావిజ్ఞాన మందిరంలో జరుగుతుందని సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వల్లూరు తాండవకృష్ణ, బి.పూర్ణ తెలిపారు. విజ్ఞాన మందిరంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని, ముఖ్య అతిథిగా ప్రఖ్యాత నాటక రచయిత, ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక సంస్కృతి సమితి విశ్రాంత సిఇఒ డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్ తదితరులు హాజరవుతారన్నారు. సభానంతరం నస్రీన్ ఇషాక్ దర్శకత్వం వహించిన డాక్టర్ రావూరి భరధ్వాజ 'పాకుడురాళ్లు' నాటకం ప్రదర్శన ఉంటుందని తెలిపారు. సమావేశంలో కళాపరిషత్ ఉపాధ్యక్షులు పివి.మల్లిఖార్జునరావు, నాయుడుగోపి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అన్ని రంగాల్లో అపార అవకాశాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ఉన్న అపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని భువనచంద్ర టౌన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. కోవిద సహదయ ఫౌండేషన్ సంస్థ ఏర్పాటు చేసిన సావిత్రి బాయి పూలే ఆదర్శ మహిళ సేవ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక అతిథిగా నరసరావుపేట ఎంపి శ్రీకృష్ణదేవరాయలు,శాసనమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి, నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ గోపి రెడ్డి శ్రీనివాసరెడ్డిలు హాజరెయ్యారు. సమాజంలో మహిళల ప్రాధాన్యత గురించి ప్రస్తావించారు. కలెక్టర్ మాట్లాడుతూ తాను ఐ.ఏ.ఎస్ శిక్షణ కాలంలో ఎంతోమంది మహిళా రచయితలు, కవయిత్రులు ప్రచురించిన పుస్తకాలను చదివి స్ఫూర్తి పొందానన్నారు. భవిష్యత్తు తరాలకు మహిళలే మార్గదర్శకం కావాలని పిలుపు నిచ్చారు. శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ ఇటీవల కాలంలో పురుషులతో సమానంగా ప్రభుత్వ ఉద్యోగాలు, వ్యాపారాలు, రాజకీయ అవకాశాలను మహిళలు అందిపుచ్చుకోవడం ద్వారా గణనీయమైన ప్రగతిని సాధించారని గుర్తు చేశారు. భవిష్యత్తులో దేశ ప్రగతికి మహిళలు ప్రముఖ పాత్ర పోషిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. శాసనమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి లు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన పల్నాడు జిల్లాలో



జిల్లా అధికారుల్లో పురుషులతో సమానంగా మహిళలు ప్రభుత్వంలో విధులు నిర్వహించడం గర్వకారణమన్నారు. సావిత్రిబాయి పూలే ఆదర్శ మహిళ సేవా అవార్డులను పలువురు జిల్లా అధికారిణిలకు అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా అభివద్ధి మండల చైర్మన్ మిట్టపల్లి రమేష్, పలువురు ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల జిల్లా అధికారిణి లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేటలోని స్థానిక టిడిపి కార్యాలయంలో, జొన్నలగడ్డ గ్రామ పరిధిలోని తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో, బెల్లంకొండ, పెదకూరపాడు, ముప్పాళ్లలో మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు.

ఏప్రిల్ నాటికి బైపాస్‌ను పూర్తి చేయాలి

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

ఏప్రిల్ కల్లా బైపాస్‌పూర్తి చేయాలని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్అండ్‌బి బంగ్లాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఏళ్ల తరబడి బైపాస్ కోసం ఎదరు చూస్తున్నారని వెంటనే బైపాస్‌పూర్తి చేయాలని ఆయన క్యూబిక్ హైవే సంస్థకు సూచించారు. లేని పక్షంలో టోల్‌గేట్ వద్ద టోల్ తీయించి ధర్నా చేస్తామన్నారు. అంతేకాకుండా వాహనాలు పట్టణంలోకి అనుమతించకుండా చూస్తామన్నారు. మిర్యాల గూడెం నుంచి భారీ వాహనాలు విజయవాడ మీదుగా వెళ్లే విధంగా చూసుకునే విధంగా చేస్తామని తెలియజేశారు. ఎట్టి పరిస్థితిల్లో మార్చి చివరి నాటికి ట్రయల్‌రన్ నిర్వహించి ఏప్రిల్ 14 కల్లా బైపాస్ అందించాల్సిందేనని ఆయన సూచించారు. అక్రమంగా మైనింగ్‌కు సంబంధించి పొల్యూషన్, పర్యావరణ, ఫారెస్ట్ అనుమతులు ఇప్పించింది తెలుగు దేశం హయంలోనేనని ఆయన తెలియజేశారు. వారు పర్మిషన్లు ఇప్పించి తమపై అక్రమంగా మైనింగ్ నిర్వహిస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు. అంతేకాకుండా పర్మిషన్ ఒక చోట తీసుకొని మరో చోట తవ్వకాలు ఎవరు నిర్వహించినా ఊపేక్షించేది లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే యరపతినేనిపై విమర్శలు చేశారు.



కొనసాగుతున్న సాగరమాత ఉత్సవాలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

భక్తుల కోరికలు తీర్చే తల్లి సాగర్ మాత అని గురుశ్రీ డాక్టర్ పామిశెట్టి బాలస్వామి ఉద్బోధించారు. రెండో రోజైన బుధవారం ఆయన సాగరమాత ఆలయంలోని జపమాల క్షేత్రంలో ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో జరిగిన సమిష్టి దివ్యబలిపూజలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉదయం 5 గంటలకు గురుశ్రీ రాచకొండరాజుచే దివ్యబలిపూజ, 6 గంటలకు మాచవరం విచారణ గురువులు గురుశ్రీ నాగోతు చిన్నయ్యచే దివ్యబలిపూజ, 7గంటలకు గురుశ్రీ కొచ్చర్ల జ్యోతిరాజుచే దివ్యబలిపూజ, 9.30 గంటలకు గురుశ్రీ సిరిల్చే భక్తుల ఆహ్వానం, జపమాల, స్తుతి ఆరాధన, వాక్యపరిచర్య, ఉదయం 11.30 గంటలకుదివ్యబలిపూజ, మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నదాన కార్యక్రమం, 2 గంటలకువాక్యపరిచర్య, స్వస్థతా ప్రార్ధనలు, నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన కోలాట ప్రదర్శనకు్తలను విశేషంగా ఆకట్టుకుంది.

టిడిపి సీనియర్ నాయకుని మృతికి సంతాపం

ప్రజాశక్తి-అచ్చంపేట

టిడిపి అభిమాని సీనియర్ నాయకుడు ఏసుపోగు ఏసు(65) మృతి పార్టీకి తీరని లోటు అని అచ్చంపేట మండలం టిడిపి నాయకులు అన్నారు. మండలం లోని చిగురుపాడులో 63వ బూత్ కన్వీనర్ ఏసుపోగు రాంబాబు తండ్రి ఏసు మంగళవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. బుధవారం ఆయన భౌతిక కాయానికి మండల కన్వీనర్ నందిగామ ఆశీర్వాదం పూలమాలవేసి నివాళులర్పించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్, ఫోన్ ద్వారా రాంబాబును పరామర్శించారు. ఏసు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో ఎన్.వెంకటేశ్వర్లు, డి.విజయకుమార్, సిహెచ్. శ్రీనివాసరావు, ఆర్.థామస్, నాగయ్య, స్వామియేలు దిబ్బయ్య తదితరులున్నారు.

'చలో ఢిల్లీకి' తరలిరండి

ప్రజాశక్తి-క్రోసూరు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల కోట్ల రూపాయలు కేంద్ర బడ్జెట్లో కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 5వ తేదీ ఢిల్లీలో జరుగుతున్న ర్యాలీకి ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వర రెడ్డి కోరారు. క్రోసూరు మండలం ఉయ్యందనలో ఉపాధి కూలీల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారుపొమ్మనకుండా పొగబెట్టినట్లుగా మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చటానికి కుట్రలు పన్నిందని, అందులో భాగంగానే గత సంవత్సరం కేంద్ర బడ్జెట్లో రూ.89 వేల కోట్ల రూపాయలు ఈ పథకానికి ఖర్చుకాగా ఈ సంవత్సరం కేవలం 60 వేల కోట్లు మాత్రమే కేటా యించిందని విమర్శించారు. అఖిలభారత స్థాయిలో ఉపాధి హామీ పనులను కంప్యూట రైజ్ చేసి నేషనల్ యాప్ ని ప్రవేశా ఎట్టిందని, ఈ యాప్ పేరుతో ఉపాధి కూలీలు రెండు పూటలా పనిచేయాలని, అప్పుడే వేతనాలు చెల్లిస్తామంటూ కూలీ లను వేధిస్తోందని అన్నారు. ఉపాధి హామీ పథకంలో కొలతల ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారని అటువంటప్పుడు రోజంతా పని ప్రదేశం వద్దనే ఉండాలంటూ కూలీలను వేధించడం ఎందుకని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

వేతనాలను సకాలంలో చెల్లించడం లేదని ఉయ్యం దనలో గత నాలుగు వారాలుగా చేసిన పనికి వేతనాలు రాలేదని చెప్పారు. మద్దతు ధరలు లేక వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదని, అందువల్ల పల్నాడు జిల్లాలో లక్షలాది ఎకరాల సాగుభూమి సాగు చేసేవారు లేక పడవుగా మారు తోందని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5వ తేదీన పార్లమెంటు వద్దకు, చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్య క్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఏపూరి వెంకటేశ్వర్లు, పొత్తూరి పానయ్య,తోట చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉయ్యందనలో ఉపాధి కూలీలతో వ్యకా స పల్నాడు జిల్లా కార్యదర్శి లక్ష్మీశ్వర రెడ్డి

'అక్రమంగా మైనింగ్ నిర్వహిస్తూ మా పై ఆరోపణలా'

ప్రజాశక్తి- పిడుగురాళ్ల : కృష్ణానది తీరాన అక్రమంగా మైనింగ్ నిర్వహిస్తూ మాపై ఆరోపణాలు చేయటం సరి కాదని గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం బుధవార నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కష్ణా నది తీరాన ఉన్న రేగుల గడ్డలో అక్రమమైన మైనింగ్ లీజు వరలక్ష్మికి అనుమతులు ఇచ్చింది టీడీపీ ప్రభుత్వం కాదన్నారు. మైనింగ్ అనుమతులు తీసుకుంటే అక్కడ ఉన్న పొక్లెయిన్లను అకస్మాత్తుగా ఎందుకు తరలించారు అని ప్రశ్నించారు. కేంద్ర జనం వనరుల శాఖ అనుమతి పర్యావరణ అనువ ుతులు లేకుండా అక్రమంగా మైనింగ్ చేసుకుంటూ కష్ణా నదిని పూడ్చే హక్కు వీళ్ళకి ఎవరిచ్చారు అని ప్రశ్నించారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు, ఎంపిటిసిలు మృతి

ప్రజాశక్తి- చిలకలూరిపేట



ఉపాధ్యాయుడు గుంటి వేణు

వేలూరు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాలలో (ఎ.ఎ) ప్రధానో పాధ్యాయులుగా పని చేస్తున్న గుంటి. వేణు(59) బుధవారం మధ్యాహ్నం మృతి చెందారు. వీరి తోటి ఉపాధ్యాయులు తెలిపిన సమాచారం ప్రకారం స్థానిక ఎన్ ఆర్‌టి సెంటర్‌లోని శంకర్ విలాస్ హోటల్ వద్ద సహో పాధ్యాయులతో కూర్చుని ముచ్చటిస్తున్న వేణు ఉన్నపళంగా కుర్చీలోంచి పక్కకు వాలిపోయి, కిందపడిపోయా రని తెలిపారు. అక్కడే వున్న ఉపాధ్యాయులు వెంటనే సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి పరీక్షలు,సీపీఆర్ నిర్వహించామని కాని అప్పటికే గుండె పోటుతో మృతి చెంది నట్లు వైద్యులు ధ్రువీకరించారన్నారు. సుగాలీ కాలనీ నుంచి పురుషోత్తమ పట్నం వెళ్లే మార్గంలో తండ్రి సన్నిధి చర్చి సమీపంలోని ఆయన ఇంటికి మృతదేహాన్ని తీసుకెళ్లామన్నారు. గతంలో యడ్లపాడు మండ లంలోని జాలాది, జగ్గాపురం, తిమ్మాపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల లో ఎస్ జీటీ ఉపాధ్యాయుడిగా ఆయన పనిచేశారు. విద్యా వనరుల కేంద్రంలో ఎమ్మార్పీ గా కూడా వ్యవహ రిస్తూ వివాద రహితుడిగా ఉండే వారని ఈ సందర్భంగా పలు వురు ఉపాద్యలు తెలిపారు. వేణు భౌతిక కాయాన్ని సందర్శించిన పలువురు ఉపాధ్యాయులు, యూనియన్ నాయకులు, ప్రముఖులు నివాళి లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాగా, వేణు తండ్రి మండల విద్యాశాఖ అధికారిగా పని చేశారు. వేణు భార్య శౌరీన. ఆమె చిలకలూరిపేటలోని ప్రాథమిక పాఠశాలలో సెకండ్ గ్రేట్ టీచర్ గా పని చేస్తున్నారు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయలు, యుటిఎఫ్, ఎస్టియు, పియార్టియు,రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, సంఘ నాయకులు మాట్లాడుతూ ఈ సంఘటన దురదృష్టకర మన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం,అధికారులు ఉపాధ్యాయులపై కక్ష సాధింపు ధోరణి విడనాడాలని, సిపిఎస్ రద్దుతో సహా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే నెరవేర్చాలని కోరారు.

గ్రంథ సిరి ఎంపిటిసి మృతి

ప్రజాశక్తి - అచ్చంపేట

అచ్చంపేట మండలం గ్రంథసిరి గ్రామానికి చెందిన ఎంపిటిసి సభ్యుడు చిల్కా జ్ఞానయ్య (67) బుధవారం గుండెపోటుతో మరణించారు స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు ఎంపీటీసీ సభ్యులు జ్ఞానయ్య భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు ఆయన మృతి వైసిపికి తీరనిలోటని. ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే వెంట అచ్చంపేట మండలం కన్వీనర్ చిలక చంద్రయ్య ఎంపిపి కృష్ణ నాయక్,రావెల శ్రీధర్ తదితరులు ఉన్నారు



ఎంపిటిసి జ్ఞానయ్యకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - తాడికొండ

శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో బండ్ల కోటేశ్వరావు మిత్రమండలి సారధ్యంలో గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తాడికొండ గ్రామంలోని గోగినేని కనకయ్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు బండ్ల కోటేశ్వరరావు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేసి ఎవరికైనా శుక్లములు ఉంటే వారికి శంకర కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్ చేయబడుతుందన్నారు. ఈ పరీక్ష చేయించుకునే వారు ఆధార్ కార్డు ,ఆరోగ్యశ్రీ కార్డు జిరాక్స్ కాపీలు తీసుకొని రావాలని తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్డు లేని వారు ఓటు గుర్తింపు కార్డు తీసుకొని రావాలని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మంత్రి అంబటి వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు జనసేన నేత పవన్ కళ్యాణ్ పై చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నట్లు మంగళగిరి జనసేన నాయకులు తెలిపారు. బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రిగా ఉన్న రాంబాబు తన శాఖ గురించి అవగాహన లేదని, జనసేన పార్టీ పై లేనిపోని ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్, టిడిపికి అమ్ముడుపోతున్నట్లుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని మానుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు బి విజయ శేఖర్, బి కోమలి, ఎస్ నాగేశ్వరరావు, పి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

కెఎల్‌యులో నేడు ప్లేసెమెంట్స్ సక్సెస్ మీట్

హాజరు కానున్న హోం మంత్రి తానేటి వనిత, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి–తాడేపల్లి రూరల్

సుమారు 6వేల మంది విద్యార్థులు అత్యుత్తమ వార్షిక ప్యాకేజీలతో ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలలో ఉద్యోగాలు సాదించిన సందర్భంగా కెఎల్ విశ్వవిద్యాలయంలో ప్లేస్ మెంట్ సక్సెస్ మీట్ నిర్వహిస్తున్నట్లు కెల్‌యు ఉద్యోగాల కల్పన డీన్ డాక్టర్ ఎన్.బికె.ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022 విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు పూర్తి చేసుకున్న ఆరు వేల మంది విద్యార్థులకు అత్యుత్తమ ప్యాకేజీలతో అనేక ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలలో క్యాంపస్ ప్లేసెమెంట్స్ సాధించడం తమ వర్శిటీకి ఎంతో గర్వకారణమన్నారు. ఈ ఏడాది అరవై లక్షల రూపాయల వార్షిక ప్యాకేజీని కెఎల్ యు విద్యార్థులు సాధించారని అన్నారు. ఈ సక్సెస్ మీట్‌కు రాష్ట్ర హెూంశాఖామంత్రి తానేటి వనిత, గృహనిర్మాణ శాఖామంత్రి జోగి రమేష్‌లు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధ సారదివర్మ, ప్రో వైస్ చాన్సులర్ డాక్టర్ ఎన్ వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్ పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల నిరసన



స్టేడియం ఇన్‌చార్జికి వినతిపత్రం అందిస్తున్న క్రీడాకారులు

ప్రజాశక్తి–తెనాలి

స్థానిక చెంచుపేట అమరావతి ప్లాట్స్‌లోని అన్నాబత్తుని సత్యనారాయణ ఇండోర్ స్టేడియంలో రుసుం పెంపుపై క్రీడాకారులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారుడు వీరవల్లి మురళి మాట్లాడుతూ నిబద్ధత లేకుండా, నిబంధనలకు విరుద్ధదంగా స్టేడియంలో క్రీడాకారుల నుంచి రుసుం వసూలు చేస్తున్నారన్నారు. స్టేడియం కాంట్రాక్టర్ ఒక ఏడాదిలోపే రెండు సార్లు క్రీడా రుసుం పెంచారన్నారు. గతంలో నెలవారీ రూ.500గా ఉండే రుసుమును ఏడాది కాలంలో రూ.1000కి ఓసారి, తాజాగా రూ.1500కు పెంచారన్నారు. స్టేడియంలో క్రీడాకారులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా, సర్వసభ్య సమావేశం కూడా లేకుండా ఏకపక్షంగా రుసుం పెంచటాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. క్రీడాపాధికార సంస్థ అధికారులకు పరిస్థితిని వివరించినా, సర్వ హక్కులు కాంట్రాక్టర్‌వేనని చెప్పటం విడ్డూరంగా ఉందని, తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈమేరకు స్టేడియం ఇన్‌చార్జికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పలువురు షటిల్ బ్యాట్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యుత్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజాశక్తి–గుంటూరు

నగరంలో విద్యుత్ సంబంధిత ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నాజ్ సెంటర్‌లోని యల్‌యల్‌ఆర్ రిజర్వాయర్ వద్ద, నగర పాలక సంస్థ ఎలక్ట్రికల్ విభాగానికి సంబంధించిన ఎలక్ట్రిసిటీ స్టాక్ పాయింట్ (వీధి దీపాల విడిభాగాలు)ను రిజిస్టర్ తనిఖీ చేసి, తీసుకోవాల్సిన చర్యలపై ఇంజనీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. తనిఖీలలో తొలుతగా స్టాక్ పాయింట్‌లో మరమ్మతుల నిమిత్తం తెప్పించిన స్టాక్‌ను వాటికి సంబంధించిన రిజిస్టర్, సదరు విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల యొక్క రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జిఎంసి పరిధిలో ఎలక్ట్రిసిటీ విభాగానికి సంబంధించి ప్రజల వద్ద నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరుగుతుందని ప్రజా ప్రతినిధుల వద్ద నుండి, ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఫిర్యాదులను



రిజిస్టర్లు పరిశీలిస్తున్న మేయర్ కావటి శివనాగమనోహర్ నాయుడు

సత్వరమే పరిష్కరించటానికి గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలకు వేర్వేరుగా ఏ.ఈలను నియమించడం జరిగిందని తెలిపారు. ఎలక్ట్రిసిటీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ప్రజా ప్రతినిధుల సూచనల మేరకు, ప్రజావసరాల దష్ట్యా అవసరమైన ప్రాంతాలలో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బోడపాటి ఉషారాణి కిషోర్ కుమార్, ఏ.ఈలు రవి కిరణ్, బాబర్, ఇతర సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

భారతీయ ఆర్థిక వ్యవస్థ - ఆర్థిక వృద్ధి, పంపిణీపై నేడు సదస్సు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురు, శుక్రవారాల్లో రెండు రోజుల పాటు 75 ఏళ్ల భారతీయ ఆర్థిక వ్యవస్థ–ఆర్థిక వృద్ధి, పంపిణీ సమన్యాయం అంశంపై యుజిసి సౌజన్యంతో జాతీయ సదస్సు జరుగుతుందని వర్సిటీ కళాశాల అభివృద్ధి మండలి (సిడిసి) డీన్, అర్థశాస్త్ర విభాగధిపతి ఆచార్య కడిమి మధుబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలనుండి, పరిశోధన–అధ్యయన కేంద్రాల నుండి అధ్యాపకులు, పరిశోధకులు నుండి 125కు పైగా ప్రతిష్టాత్మక పరిశోధన పత్రాలు వచ్చాయని తెలిపారు. అందులో ప్రధానంగా... అసమానత, పేదరికం,ఆకలి ధోరణులు, వ్యవసాయం–ఉత్పాదకత, ఉపాధి ,ఆహార భద్రత, ఆధునిక సేవలు– సమాచార సాంకేతిక రంగ పాత్ర, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల ఉత్పాదకత–ఉపాధి అవకాశాలు, అత్యవసర సేవల ప్రాముఖ్యత –మౌళిక సదుపాయాల అబివృద్ధి, విదేశీ వాణిజ్యం - విదేశీ పెట్టుబడులు, సామాజిక న్యాయం– సాధికారత, లింగ సమానత్వం –మంచి పరిపాలన. తదితర అంశాలపై పరిశోధన పత్రాలు వచ్చాయని చెప్పారు. ప్రారంభ సదస్సులో భువనేశ్వర్, బిర్లా గ్లోబల్ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ సుధాకర్ పాండా కీలక ఉపన్యాసం చేస్తారన్నారు.

తుల్జాపూర్, టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్‌కు చెందిన డా.శ్రీకష్ణ సుధీర్, డా.సుస్మిత లు ప్రత్యేక ఉపన్యాసాలు అందిస్తారని వెల్లడించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో విధులు నిర్వహించే అధ్యాపకులు ఆన్ డ్యూటీ మీద సెమినార్‌కు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

విజ్ఞాన సముపార్జనకే బాలోత్సవం

బాలోత్సవాల రాష్ట్ర కన్వీనర్ పి. మురళీకృష్ణ



ప్రజాశక్తి–తాడేపల్లి : బాలోత్సవంలో పాల్గొనడం ద్వారా బాలబాలికలు విజ్ఞాన సంపద సముపార్జన చేసుకుంటారని బాలోత్సవాల రాష్ట్ర కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ చెప్పారు. బుధవారం ఉగాది బాలోత్సవం సన్నాహక సమావేశం కాన్ఫడరేషన్ ఆఫ్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్, తాడేపల్లి (క్యాట్) అధ్యక్షులు జిఎస్‌ఆర్ మోహనరావు అధ్యక్షతన స్థానిక నేతాజీ టవర్స్ అపార్ట్‌మెంట్‌లోని కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి కుంచనపల్లి అరవింద హైస్కూల్‌లో ఈ నెల 22వ తేదీ ఉగాది సందర్భంగా క్యాట్, మంగళగిరి–తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో ఉగాది బాలోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ బాలోత్సవంలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కల్చరల్, అకడమిక్ పోటీలు, కోలాటం ప్రదర్శన ఉంటాయని చెప్పారు. తాడేపల్లి, కుంచనపల్లి ప్రాంతాల్లో ఉన్న ప్రతి అపార్టుమెంట్‌కు బ్రోచర్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐదు దళాలుగా కదిలి బ్రోచర్లు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంటిఎంసి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, అమరావతి బాలోత్సవం నిర్వాహకులు యువి రామరాజు, క్రాంతి, నాగరాజు, రియాజ్ బాషా, పి.శ్రీలక్ష్మి, పి.గిరిజ,యార్లగడ్డ సుబ్బారావు, కొట్టే కరుణాకర్‌రావు, ఇ.వెంకటేశ్, జి. అవినాష్‌రెడ్డి పాల్గొన్నారు.



అప్పారావును సత్కరిస్తున్న ఉత్సవకమిటీ సభ్యులు

కోలాటం మాస్టర్ అప్పారావుకు సత్కారం

ప్రజాశక్తి–తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న వేడుకల్లో ఎన్టీఆర్ నటించిన చలనచిత్రాలను సోమవారం నుంచి శుక్రవారం వరకూ ప్రదర్శిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం విశేష ప్రజాదరణ పొందిన మిస్సమ్మ చిత్రం ప్రదర్శించారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల నుంచి ఎన్టీఆర్ అభిమానులు పెద్దఎత్తున సినిమాను తిలికించారు. అలాగే కళాకారుల సత్కారాల్లో భాగంగా పట్టణానికి చెందిన కళాకారుడు, కోలాటం మాస్టర్ దానబోయిన అప్పారావును గోగినేని రమేష్‌బాబు, కె.రమేష్, కె.శ్రీనివాసరావు, ఎం.వెంకట్ సత్కరించారు. కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, అయినాల మల్లేశ్వరరావు, జగన్, డి.భాస్కర్, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సాయిపూజను అభినందిస్తున్న శివాజీ

సాయిపూజకు యలమంచిలి శివాజీ అభినందన

ప్రజాశక్తి–గుంటూరు

వైద్య విభాగంలో వరుసగా బంగారుపతకాలు సాధిస్తున్న జనరల్ మెడిసిన్ పీజీ విద్యార్థిని కొండబోలు సాయిపూజను మాజీ ఎంపి డాక్టర్ యలమంచిలి శివాజీ బుధవారం అభినందించారు. ఫిరంగిపురం మండలం, వేములూరిపాడు సాయిపూజ సొంతగ్రామం. 2013లో ఫిజియాలజీలో గోల్డ్‌మెడల్, 2016లో ఫోరెన్సిక్ మెడిసిన్‌లో ప్రథమ స్థానం, 2017లో సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్, 2020లో జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్‌లో గోల్డ్‌మెడల్ సాధించారు. 2021లో బెస్ట్ గోయింగ్, ఆల్‌రౌండ్ అవార్డును పలు అవార్డులు సాధించారు. ఉమ్మడి రాష్ట్రాల్లో జరిగిన పీజీ పరీక్షల్లో సాయిపూజ 39వ ర్యాంకు సాధించారు. ప్రస్తుతం జిజిహెచ్‌లో పీజీ రెండో సంవత్సరం చదువుతున్నారు. అత్యధిక సార్లు గోల్డ్‌మెడల్ సాధించినందుకుగాను సాయిపూజకు డాక్టర్ వైఎస్‌ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ కోరుకొండ బాజ్జి గోల్డ్‌మెడల్ అందజేశారు.



పద్మశ్రీని సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సుంకర పద్మశ్రీకి సత్కారం

ప్రజాశక్తి -మంగళగిరి

విజయవాడ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆంధ్ర రత్న భవన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం రాహుల్ గాంధీ వెంట నాలుగు వందల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీని మంగళగిరికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. మంగళగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుర్రా పున్నారావు, నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి కుర్రా సరోజిని, నాయకులు శివనాగేశ్వరరావు, సుధాకర్ తదితరులు పద్మశ్రీని సత్కరించిన వారిలో ఉన్నారు.

విస్తృతంగా మహిళా దినోత్సవాలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వివిధ సంఘాలు, సంస్థల ఆధ్వర్యంలో బుధవారం గుంటూరు నగరంలో విస్తృతంగా కార్యక్రమాలు జరిగాయి. సదస్సులు, సభలు పెద్ద ఎత్తున నిర్వహించి మహిళల హక్కులు గురించి వివరించారు. వివిధ సంస్థల ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు.

ప్రజాశక్తి - గుంటూరు



ఎపిఎన్‌జిఒ ఆధ్వర్యంలో..

స్థానిక ఎన్‌జిఒ రిక్రియేషన్ హాల్లో మహిళా దినోత్సవం వైభంగా నిర్వహించారు. జిల్లా మహిళా విభాగం ఛైర్‌పర్సన్ రాధారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ యాస్మిన్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్.ప్రభావతి, మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ సి.పద్మావతి, ఎన్‌జిఒ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.శ్రీనివాసరావు, ఎస్.సతీష్‌కుమార్ పాల్గొన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన మహిళా ఉద్యోగులకు బహుమతులు అందచేశారు. అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్.నాగూర్ షరీఫ్, జిల్లా మహిళా సంయుక్త కార్యదర్శి కె.శివజ్యోతి తదితరులు ప్రసంగించారు.



రమేష్ హాస్పిటల్లో..

గుంటూరు రమేష్ ఆసుపత్రిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగరంలో వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన ఏడుగురు మహిళలను ఈ సందర్భంగా సన్మానించారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ దూసుకెళుతున్నారని మహిళలు ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలన్నారు. రమేష్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ రాయపాటి మమత అన్నారు. మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యల చికిత్సలలో ప్రత్యేక ప్యాకేజీ ఆఫర్ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ అనిత, డాక్టర్ సుప్రద, డాక్టర్ స్వప్న పాల్గొన్నారు.



నగర మేయర్ ఆధ్వర్యంలో..

రాష్ట్రంలో మహిళాభ్యున్నతికి సిఎం జగన్ మోహన్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. జిఎంసి కాన్ఫరెన్స్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జెడ్పీ ఛైర్‌పర్సన్ హెనీక్రిస్టినా, జిఎంసి మహిళా కార్పొరేటర్లను మేయర్ సత్కరించారు. క్రిస్టినా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోను పురుషులతో సమానంగా రాణిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్లు వనమా బాలవజ్రబాబు, షేక్ సజీల, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

కిట్స్ ఇంజినీరింగ్‌లో..

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో వేడుకలకు రమేష్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పి.నాగశ్రీహరిత, జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆర్.గుణషీల హాజరై ప్రసంగించారు. మహిళా విద్యార్థులు, అధ్యాపకులు సంప్రదాయ వస్త్రధారణలో, ఆట పాటలతో వేడుకలు జరుపుకున్నారు. కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రెటరీ కోయి శేఖర్ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కాలేజి మహిళా విభాగం కో-ఆర్డినేటర్లు డాక్టర్ పి.సరళ, ప్రొఫెసర్ ఎం.స్వాతి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డాక్టర్ కె.హరిబాబు పాల్గొన్నారు.





ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సదస్సు

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బిసి మహిళా వసతి గృహంలో సదస్సు నిర్వహించారు. హైకోర్టు అడ్వకేట్ అనురాధ నాయుడు, హిందూ కాలేజి ఇంగ్లీషు అధ్యాపకులు నవీన్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. తొలుత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనురాధ మాట్లాడుతూ విద్యార్థినులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా రైట్ టు ప్రైవేట్ డిఫెన్స్ గురించి వివరించారు. నవీన్‌కుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకొని అనుకున్న లక్ష్యం వైపు ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ లీలాబాయ్, హిందూ కాలేజి ఫిజిక్స్ అధ్యాపకులు పావని, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గరల్స్ కన్వీనర్ షేక్.నాగూర్‌బి, సుచరిత, సంధ్యారాణి, నగర కార్యదర్శి సుధీర్, నాయకులు ప్రవీణ్, రాజేష్ పాల్గొన్నారు.

నిర్వహించిన వేడుకల్లో మెడికల్ అండ్ హెల్త్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ జె.యాస్మిన్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. స్త్రీ, పురుషులు సమాన భావనతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో టిజెపిఎస్ కాలేజి రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాధాభాయ్, రమేష్ హాస్పిటల్స్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎన్.అనిత, కళాశాల అధ్యాపకులు డాక్టర్ గౌతమి, డాక్టర్ సునీత, ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు పర్యవేక్షించారు.



విక్టోరియా కాలేజీలో..

స్థానిక విక్టోరియా కాలేజిలో మహిళా దినోత్సవం సందర్భంగా సూట్స్ కేర్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత మెడికల్ క్యాంపు, కేన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యూ ఎలైట్ హాస్పిటల్స్ జనరల్ సర్జన్ డాక్టర్ దీప్తి ప్రవళిక ప్రసంగించారు. ప్రిన్సిపాల్ బి.అప్పారావు, కరస్పాండెంట్ ఇన్నయ్య, స్యూట్స్‌కేర్ ఎహెచ్‌సి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎదురుపాక వెంకట్ పిఇఎంఎస్ ప్రాజెక్ట్ లీడర్ డాక్టర్ దీవెన, డాక్టర్ సంకీర్తన, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మలినేని ఉమెన్స్ ఇంజినీరింగ్‌లో..

మలినేని లక్ష్మయ్య ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో





భీమ్‌భారత్ కార్యాలయంలో..

స్థానిక అరండల్‌పేటలోని బీమ్ భారత్ కార్యాలయంలో సంఘం నాయకులు రావినూతల కమలకుమారి అధ్యక్షతన నిర్వహిచిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ల ప్రకాష్ ప్రసంగించారు. సావిత్రిబాయి ఫూలే, రామాబాయి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎ.శ్యామ్, డి.రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



అవగాహన ఆధ్వర్యంలో..

అవగాహన సంస్థ మహిళా విభాగం ఆధ్వర్యంలో కొరిటపాడులోని వినాయక నగర్‌లో వేడుకలు నిర్వహించారు. స్థానిక మహిళా శిక్షణా సంస్థ కో-ఆర్డినేటర్ బోడపాటి పార్వతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాటూరి మెడికల్ కాలేజి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.శ్రావణి, కాటూరి అర్బన్ క్లినిక్ మేనేజర్ భారత్ చౌదరి ప్రసంగించారు.

పిఒడబ్ల్యూ ఆధ్వర్యంలో..

ప్రగతిశీల మహిళా సంఘం (పిఒడబ్ల్యూ ఆధ్వర్యంలో స్థానిక అరండల్‌పేటలోని మాదాల నారాయణస్వామి భవన్‌లో మహిళా సదస్సు నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు జ.కల్పన అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో రాష్ట్ర అధ్యక్షులు ఎన్.విష్ణు పాల్గొని మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజిక సమానత్వం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నాయకులు శీలం యేసమ్మ, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు యు.గనిరాజు తదితరులు ప్రసంగించారు.





తాడేపల్లి సుందరయ్య నగర్‌లో మాట్లాడుతున్న శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ కె.ధనలక్ష్మి

ఐద్వా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి - తాడేపల్లి

పట్టణంలో పలుచోట్ల మహిళా దినోత్సవ సభలు నిర్వహించారు. సుందరయ్య నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ కె.ధనలక్ష్మి మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, కంప్యూటర్ యుగంలోనూ వివక్ష తప్పడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఈ పరిస్థితిని మార్చడానికి ఉద్యమించాలన్నారు. ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, ఎమ్మెల రామయ్య కాలనీలో బత్తుల రాజు భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఐద్వా నాయకులు డి.శ్రీనివాస కుమారి, పి.గిరిజ మాట్లాడారు. టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు వి.వెంకట్రావు మాట్లాడారు. నులకపేట అంగన్వాడీ కేంద్రంలో చైతన్య మహిళా సంఘం నాయకులు బి.లక్ష్మీ మాట్లాడారు. కార్యక్రమాల్లో డి.విజయలక్ష్మి, నాదేశ్వరరామ్మ, గోవిందమ్మ, విజయ, కె.కుమారి, కరుణాకరరావు, వి.దుర్గారావు, బి.వెంకటేశ్వర్లు, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



తాడేపల్లి పట్టణం నులకపేటలో ప్రదర్శన